

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 320 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 17, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5


పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





# కాంగ్రెస్ పార్టీలో.. కుల్లు రాజకీయాలు !

**ప్రభుత్వం పరువు తీస్తున్న స్వార్థపూరిత నాయకులు**

**కుల రాజకీయాలను పెంచి పోషిస్తున్నారు**

**కుట్రలు పన్నడంలో ఆరి తేరుతున్నారు**

**అర్ధరాత్రి మహిళా మంత్రి ఇంటిని ముట్టడించడం విడ్డూరంగా ఉంది**

**హోం శాఖను నడిపిస్తున్న అంతర్గత శక్తి ఎవరు**

**నీచ రాజకీయాలను పెంచి పోషిస్తే కాంగ్రెస్ భవిష్యత్తు ఏమిటి**

**సొంత నాయకులను రెచ్చగొట్టడం కూడా రాజకీయంలో భాగమేనా**

**ప్రజలకు సేవ చేయాల్సిన ప్రజాప్రతినిధులు పగలను పెంచుతున్నారు**

**మీదికి నీతిగా మాట్లాడు లోపల కుట్రలను పెంచి పోషించడం ఇదేందో వింతగా ఉంది**

**ముఖ్యమంత్రి వద్దనున్న మూడు పదవులను నడిపిస్తుంది ఎవరు : డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్న ప్రజాప్రతినిధులను భరతం పట్టాల్సిన బాధ్యత ప్రజలదేనని డాక్టర్ బరిగెల శివ గుర్తుకు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరు మీద ప్రజలను విసిగించడం వేధించడం ప్రజాపాలనను అభాస పాలు చేస్తుండడం ఒకేత్తైతే కక్ష రాజకీయాలను పెంచి పోషిస్తున్న మంత్రులు శాసనసభ్యులు శాసన మండలి సభ్యులు నాయకులు వర్గంగా ఏర్పడి గిట్టరాని నాయకులను గిట్టరాని మహిళా మంత్రిని టార్గెట్ చేసుకుంటూ చివరకు మధ్య రాత్రి ఓఎస్డి ని అరెస్టుల పేర్ల మీద నానా తడంగం చేయడం ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు.గతంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసం హైదరాబాదులో ఈడి అధికారులు విచారణ చేపట్టగా బోలెడంత సొమ్ము పట్టు బడిందని తేలినప్పుడు ప్రభుత్వం తరపున రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ

- మిగతా 2లో..



## అమీర్‌పేట ముంపునకు “హైడ్రా” పరిష్కారం

నగర వ్యాప్తంగా ఇదే విధానం అనుసరించాలన్న హైడ్రా కమిషనర్


నాలాల డీసిల్టింగ్ పనులు పరిశీలించిన హైడ్రా కమిషనర్

7

## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం

పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వించిన పండితులు



## వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్

వ్యూస్ మాయలో విలువలు మరిచిపోతే ఎలా ?

చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం సమంజసమా

చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ ఉంటే నేరం

ఇలాంటి వాటిని తొలగించండి..భవిష్యత్‌లో పెట్టకండి

లేదంటే చట్టప్రకారం చర్యలు తప్పవని సిపి సజ్జనార్ హెచ్చరిక

6



## కాంట్రాక్టుల కోసం, కమిషన్ల కోసం కొట్టుకునే మంత్రులు రాష్ట్రాన్ని ఎలా రక్షిస్తారు

2

ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్

## బెయిల్ షరతులు ఉల్లంఘించిన జగన్

విదేశీ పర్యటన అనుమతిని రద్దు చేయాలని సిబిఐ మెమో



2

సమస్యలపై సమరంగా
జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

# కాంగ్రెస్ పార్టీలో కుల్లు రాజకీయాలు

మొదటి పేజీ తరువాయి

కనీస చర్యలు చేపట్టకపోవడం రెడ్డి సామాజిక వర్గం అయినందునే చూసి చూడనట్టు వదిలేసారని దానితోపాటు రాష్ట్రంలో రెండవ ప్రధాన నగరమైన ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా నియమిస్తూ కొనసాగిస్తూ అభివృద్ధిని కుంటు పడేస్తూ కాంట్రాక్టు వ్యాపారాలకు తెరలేపుతున్నారని తీవ్రంగా విమర్శించారు.నిజాయితీగా ప్రస్తావించాల్సి వస్తే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య,హోమ్, పరిపాలన శాఖలకు మంత్రిగా కొనసాగడం వెనకాల ప్రధాన సలహాదారుడైన వేం నరేందర్ రెడ్డి హస్తముందని విద్యాశాఖను తనే నడిపించడం కోసం మితిమీరిన పనితో పరిపాలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరునిగా కొనసాగుతూ రాష్ట్ర విద్యా శాఖను ఆల్మోస్ట్ భ్రష్టు పట్టించే స్థాయికి దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ మేధావులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారన్నారు.ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్తృతమైన సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ విద్యాశాఖను బలోపేతం చేయాలని పాఠశాల మొదలుకొని ఉన్నత విద్య వరకు సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తూ ఉంటే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి పూర్తిగా అడ్డుపడుతూ అధికారులపై చలాయిస్తూ పెత్తనాలు కొనసాగిస్తూ విద్యావ్యవస్థను అనుకున్న స్థాయికన్న ఎక్కువగా నాశనం చేస్తున్నారని విద్యార్థులు విలపిస్తున్నారన్నారు.హెూంశాఖ బాధ్యతను సంపూర్ణంగా సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించగలిగితే మంత్రి కొండా సురేఖ వ్యక్తిగత నివాసానికి అర్ధరాత్రి పోలీసులు చెప్పాపెట్టకుండా వెళ్లడానికి సీఎంను కారకున్ని చేయొచ్చా అంటూ ప్రజాస్వామ్యవాదులు ప్రశ్నిస్తున్నారని అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రిగా పలు విషయాలలో మంత్రి కొండా సురేఖ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అడ్డుపడుతున్నారని జిల్లా నాయకులను వాళ్ల పైకి ఉసిగొల్పుతుండడమే కాకుండా దేవాదాయ శాఖను ఇబ్బందుల పాలు చేస్తూ మంత్రి సురేఖను మానసికంగా వేధింపులకు గురిచేయాలని పలు ప్రభుత్వ శాఖలను ఉపయోగిస్తూ విష ప్రయోగాన్ని బల ప్రయోగాన్ని చేస్తుండడం కాంగ్రెస్ పార్టీ కుట్ర రాజకీయాలను పెంచి పోషిస్తున్నట్లుగా కనిపిస్తుంది అన్నారు.మంత్రి సురేఖ దేవాదాయ శాఖలో ప్రతి రాజకీయ నాయకుడు తలదూరుస్తున్నప్పటికిని ఓపికతో మౌనం వహిస్తూ ప్రజాసేవకు కట్టుబడి ఉండాలని దృఢ సంకల్పాన్ని ఏర్పరచుకొని సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు ఐటీ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబుకు తెలంగాణ ప్రజలకు జవాబుదారీతనాన్ని హుందాతనాన్ని ప్రదర్శిస్తుండడం ప్రధాన ప్రజా ప్రతినిధులకు జీర్ణించుకోలేనంత కోపాన్ని తెచ్చిపెడుతుందన్నారు.ఒకరకంగా చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన సమయంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రధాన నాయకులు కాంగ్రెస్ పార్టీని సీఎం రేవంత్ రెడ్డిని విపరీతమైన ఇరకాటంలో పడేసే విధంగా ఎదురుదాడులు చేస్తూ ప్రజల తరఫున పోరాడుతున్నామని తెలిపిన ప్రతి సందర్భంలో ఒక్క మంత్రి కూడా స్పందించకుండా మౌనాన్ని ప్రదర్శించిన సందర్భంలో కేవలం కొండ సురేఖ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్థాయిలాంటి నాయకున్ని ఒంటరిగా ఎదుర్కోవడంతోపాటు అధికారంతో సంబంధం లేకుండా మంత్రి పదవితో సంబంధం లేకుండా కోర్టులలో కేసులు అనుభవిస్తుండడం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గమనించారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మంచితనాన్ని ఆసరాగా తీసుకుంటున్న సన్నిహితులు మిత్రులు మంత్రులు ఎవరి సక్క వాళ్ళు ప్రజాపాలనను ప్రజల మధ్యలో అభాసుపాలు చేస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రి సీతక్క పిఏ అక్రమ ఇసుక రవాణాలో పైరవీలు చేశారని కేసులు గట్టి జైలుకు పంపించినప్పుడు నేడు తెలంగాణ రాష్ట్రంలో విపరీతమైన పద్ధతిలో అక్రమంగా కొనసాగుతున్న ఇసుక దందాకు రెవెన్యూ ఇరిగేషన్ మంత్రులు కారకులు కారా అంటూ నిలదీశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి టిడిపిలో పనిచేసిన నాయకులే గత 10 సంవత్సరాలు మంత్రి పదవులలో కొనసాగగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మళ్లీ వాళ్లే ఆధిపత్యం చెలాయిస్తూ ఉమ్మడి రాష్ట్ర హక్కులను నిలబెట్టే విధంగా తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని తెలంగాణ వాదులు తెలంగాణ ప్రజలు మనోవేదన పడుతున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఏ ఒక్కరు కృషి చేసింది లేదు గాని తెలంగాణ రాష్ట్రాన్ని పాలించడంలో మాత్రం అందరు కలిసి కపట ప్రేమను ప్రదర్శిస్తున్నారని తెలిపారు.ప్రస్తుత రాజకీయాల్లో కుల



రాజకీయాలను పెంచి పోషిస్తూ ఆధిపత్యం కోసం ఆరటపడుతున్నారు తప్ప ప్రజల పక్షాన నిలబడి నిజాయితీగా సేవ చేద్దాం అనే మనస్తత్వం కలిగిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చాలా అరుదుగా ఉన్నారని తెలిపారు.మహిళ నేతను ఇంత మానసికంగా వేధిస్తూ అల్పానందం పొందుతున్న నాయకులారా తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.తెలంగాణ ప్రజలు సామాన్యమైన వ్యక్తులు కారని అందులో ఉమ్మడి వరంగల్ జిల్లా మేధావులు అత్యంత శక్తివంతమైన వాళ్ళని అలాంటి వాళ్లను తక్కువ అంచనా వేసి మానసికంగా వేధిస్తూ రాజకీయ పబ్బం గడుపుకుందాం అంటే ఎట్టి పరిస్థితుల్లో కుదరదని హెచ్చరించారు.ఓఎస్డి సుమంత్ అవినీతికి పాల్పడినాడని ఆరోపిస్తున్న సందర్భంలో కేసుకు సంబంధించిన వివరాలను పత్రికా సమక్షంలో వెల్లడిస్తూ,మంత్రి సురేఖకు పూర్తి ఆధారాలతో కూడిన పత్రాలను సమర్పించి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సింది పోయి కావాలని మధ్య రాత్రి పోలీస్ అధికారులతో మంత్రి ఇంటిని ముట్టడి చేయడం నానా హంగామాను సృష్టించడం ఇదంతా చూస్తుంటే కేవలం కొండా సురేఖను మంత్రి పదవి నుండి తప్పిస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని కొంతమంది నాయకులు తహతహలాడుతున్నారన్నారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు పనుల్లో ఏ ఏ శాఖలకు ఎన్నెన్ని కాంట్రాక్టు పనులు అప్పగించారు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ సమాజానికి తెలంగాణ ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రస్తుతం జరుగుతున్న గొడవ కాంట్రాక్టు పనుల్లో వ్యత్యాసాల వల్లే తలెత్తబడ్డాయని భావిస్తున్న సందర్భంలో ఏ శాఖకు సంబంధించిన కాంట్రాక్టు పనులను అదే శాఖ చూసుకోవాల్సి ఉంటుండగా పనికిమాలిన ఆలోచనలతో ఇతర శాఖలో తరచూ రాజకీయాలను వ్యాపారాలకు వాడుకోవడం తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పాలనను గమనిస్తుండగా పార్టీ పరువు కన్నా పదవులకే పెద్ద పీట వేస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు.మంత్రుల ఓఎస్డిలు ఏమేం పనులు చేస్తున్నారో ప్రజలను ఎట్లా వేధిస్తున్నారో తెలంగాణ ప్రజలు ప్రతి సందర్భాన్ని గమనిస్తూ గుర్తు చేసుకుంటున్నారన్నారు.ఐఏఎస్ ఐపీఎస్ అధికారులను చెలాయించే స్థాయికి చదువురాని మంత్రులు రుబాబుగా ప్రవర్తిస్తుండడం మంత్రుల హక్కులుగా వీరవీగుతున్నట్లుగా ప్రజలు భావిస్తున్నారన్నారు.సీఎం దగ్గర ఉన్న మూడు పదవులు ఏ రీతిగా అభివృద్ధి చెందాయో తెలంగాణ ప్రజలు అడుగుతున్నారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీలో కాంట్రాక్టు పనులకు కక్కుర్తి పడే పద్ధతి ఇప్పటికి పోవడం లేదని దానివల్లే పార్టీ పరువు దిగజారి పోతుందన్న సంగతిని ఒక్క మంత్రి గాని ఒక్క ఎమ్మెల్యే గాని ఒక ప్రజాప్రతినిధి గాని సలహాదారులు గాని గమనించలేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోదర సమానులుగా భావించే మహిళా మంత్రులలో ఒకరు బీసీ సామాజిక వర్గానికి మరొకరు ఆదివాసి సామాజిక వర్గానికి చెందిన మహిళలు కాగా బీసీ మంత్రిత్వ శాఖకు చెందిన కొండా సురేఖను అడుగడుగున ఇబ్బందులకు గురిచేస్తూ తన శాఖ పరిపాలనకు తీవ్ర అంతరాయాలను సృష్టిస్తుండడం రాష్ట్ర ప్రధాన నాయకులైన ముఖ్యమంత్రికి తెలిసే జరుగుతుందా తెలియక జరుగుతుందా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ సాక్షిగా మహిళా మంత్రులను సంబోధిస్తూ తమ్ముని నమ్ముకున్నందుకు ముందు వరుసలో మా సోదరీమణులు మంత్రి పదవుల హోదాలో ఆనందంగా ఉంటున్నారని యావత్ తెలంగాణ సమాజానికి సాంకేతాన్ని మనస్ఫూర్తిగా తెలియజేసిన సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు బీసీ మహిళ మంత్రి పడుతున్న ఇబ్బందులు ఎందుకు తన దృష్టికి రావడం లేదంటూ ప్రశ్నించారు.సొంత నాయకులు తప్పులు చేసిన కేసులు కట్టేపాలన తెలంగాణలో రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు విపరీతమైన భూకబ్జాలను చేయిస్తుంటే ప్రజలు ఎంతో బాధపడుతుండడాన్ని రెవెన్యూ శాఖ మంత్రి ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు.ఒకవైపు రాష్ట్ర వ్యాప్తంగా భూతగాదాలలో స్టేషన్ల వారీగా పోలీస్ అధికారులు తప్పుడు పత్రాలు కలిగి ఉన్న భూకబ్జాదారులకు సహకరిస్తూ నిజమైన హక్కులు కలిగిన సామాన్యులను భయంకరమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రమంతా ముక్తకంఠంగా మొత్తుకుంటుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా పోవడాన్ని ఏమని పరిగణించాలన్నారు.భూభారతి చట్టం ద్వారా తెలంగాణ ప్రజలకు తెలంగాణ రైతులకు సామాన్య భూహక్కుదారులకు జరిగిన లాభాలేందో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పత్రిక సమావేశం ద్వారా తెలంగాణ ప్రజలకు తెలియజేయాలన్నారు.సామాన్యులను బెదిరించినంత మాత్రాన మహిళా మంత్రిని కుట్రలో ఇరికించినంతమాత్రాన గొప్పవాళ్ళము అయిపోతాం అనుకుంటే పచ్చి పొరపాటని గమనించాలన్నారు.కేవలం ఇద్దరే ఇద్దరు నాయకుల వల్ల సీఎం రేవంత్ రెడ్డి తన వ్యక్తిగత ప్రతిభను అంత తన వ్యక్తిగత గొప్పతనాన్ని అంతా పోగొట్టుకుంటున్నారని ఇప్పటికైనా గమనించాలన్నారు.చిల్లర రాజకీయాలకు తెరలేపుతున్న తెలంగాణ రాష్ట్ర రెండవ రాజధాని నాయకులు ఇకనైనా మారడంటూ ప్రజలు తీవ్రంగా మందలిస్తున్నారని తెలిపారు.రాత్రుల పూట కుట్రపూరితంగా అరెస్టులు చేసే ప్రయత్నాలను ఇకనైనా మానాలని కోరారు.ఇన్చార్జి మంత్రులమంటూ ఇతర శాఖలలో రాజకీయ జోక్యం చేస్తూ రాజకీయ ఆధిపత్యం చెలాయించడం ఇకనైనా మానండని తెలిపారు.రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ ఏఏ కాంట్రాక్టు పనులను ఎవరెవరికి కట్టబెట్టిందో పూర్తి వివరాలను బయట పెట్టాలని తద్వారా ప్రభుత్వం నిజాయితీని నిలబెట్టుకున్న వారు అవుతారన్నారు.మహిళలను హీనంగా అవమాన పరుస్తున్నారు. మీకు ఇది తగుణా అంటూ నిలదీశారు.ప్రజల విశ్వాసం కన్నా రాజకీయ పదవులకే మొదటి ప్రాధాన్యత నిస్తున్న నాయకులను ప్రజలు తరిమికొట్టనికి సిద్ధంగా ఉన్నారన్న సంగతిని మర్చిపోవద్దన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదోళ్లకు అండగా నిలిచే పార్టీ అనే భావం పోయి పేదలను వేధించే పార్టీగా మారిపోతుందని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర హెూం శాఖను సీఎం రేవంత్ రెడ్డి కాకుండా అనధికార హోదాలో నడిపిస్తున్నది ఎవరు అంటూ ప్రజలు నిలదీస్తున్నారని విమర్శించారు.రాష్ట్రాన్ని ఇలా ఎందుకు తయారు చేస్తున్నారో ఎవరికి పొంతన పడడం లేదని సీఎం పేరును వాడుకుంటూ గ్రూప్ రాజకీయాలు చేస్తున్నారే తప్ప ప్రజల పక్షాన సహాయపడుతున్న నాయకులు కనుమరుగైపోతున్నారని విమర్శించారు.మంత్రి కొండా సురేఖపై కక్షగడుతున్నది ఎవరో ప్రజలు గమనిస్తున్నారని ఉన్న ఒక్క బీసీ మహిళ మంత్రిని ఉడగొట్టే ప్రయత్నాలు చేస్తే రాష్ట్రం అట్టుడుకుతుందన్న సంగతిని గమనించాల్సిన,గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోని మంత్రులు ప్రైవేట్ వ్యాపారాలతో ఆరితేరిపోతున్నారని తీవ్రంగా విమర్శించారు.మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇరువురు ప్రజలకు ఏ విధంగా అందుబాటులో ఉంటున్నారో ఏ విధంగా సేవ చేస్తున్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలోని నాయకులందరూ వాళ్లను చూసి నేర్చుకోవాలని సూచించారు.ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి పలుకువడితో దిక్కుమాలిన రాజకీయాలకు పాల్పడగలను హితవు పలికారు.

# బెయిల్ షరతులు ఉల్లంఘించిన జగన్

## విదేశీ పర్యటన అనుమతిని రద్దు చేయాలని సిబిఐ మెమో

**హైదరాబాద్,అక్టోబర్16(జై భీమ్ న్యూస్):**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ విదేశీ పర్యటనపై కోర్టును సీబీఐ ఆశ్రయించింది. విదేశీ పర్యటనకు వెళ్లిన జగన్ తన సొంత సెల్ నెంబర్‌కు బదులు.. మరో నెంబర్ ఇచ్చారంటూ కోర్టులో దాఖలు చేసిన మెమోలో సీబీఐ స్పష్టం చేసింది. ఆయన బెయిల్ షరతులు ఉల్లంఘించారని ఆరోపించింది. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పర్యటనకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని కోర్టుకు సీబీఐ విజ్ఞప్తి చేసింది. అందుకు కౌంటర్ దాఖలు చేయాలని జగన్ తరఫు న్యాయవాదికి సీబీఐ కోర్టు ఆదేశించింది. ఈ కౌంటర్‌పై సీబీఐ కోర్టు ఈ రోజు అంటే.. గురువారం విచారణ చేపట్టనుంది. అక్టోబర్ 1 నుంచి 30వ తేదీ మధ్య.. 15 రోజుల పాటు ఐరోపా పర్యటనకు వెళ్తున్నానని.. అందుకు అనుమతించాలంట సీబీఐ కోర్టులో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పిటిషన్ దాఖలు చేశారు. విదేశాలకు వెళ్లే ముందు తన ఫోన్ నెంబర్, ఈమెయిల్ ఐడీ సహా పర్యటన వివరాలను సమర్పించాలని షరతులు విధిస్తూ సీబీఐ కోర్టు అనుమతి మంజూరు చేసింది. అయితే కోర్టుకు వైఎస్ జగన్ ఇచ్చిన ఫోన్ నెంబర్ ఆయనది కాదని సీబీఐ పరిశీలనలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో బెయిల్ షరతులను వైఎస్ జగన్ ఉల్లంఘించిన అంశాన్ని కోర్టు దృష్టికి సీబీఐ తీసుకు వెళ్లింది. వేరే నెంబర్ కోర్టుకు సమర్పించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో వైఎస్ జగన్ విదేశీ పర్యటనను రద్దు చేయాలంటూ హైదరాబాద్‌లోని సీబీఐ ప్రధాన కోర్టులో మెమో దాఖలు చేసింది. ఈ మెమోపై ఇటీవల న్యాయమూర్తి విచారణ చేపట్టారు. అందులో భాగంగా జగన్ తరఫు న్యాయవాదికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ కౌంటర్‌పై ఈ రోజు విచారణ జరగనుంది.

# ఎంజేపిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిచే సిపిఆర్ శిక్షణ

### ప్రాణరక్షణకు సీపీఆర్ - డాక్టర్ నాగరాజు మండల వైద్యారోగ్యాశాఖధికారి






**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**

ప్రాణ రక్షణలో అవగాహన పెంచే లక్ష్యంతో కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఎంజెపి బాయ్స్ పాఠశాలలో సిపిఆర్ (కార్డియో పుల్మనరీ రెసుసైటేషన్) శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యఆరోగ్యశాఖధికారి డాక్టర్ నాగరాజు నేతృత్వం వహించారు. గుండె ఆగిపోయిన సందర్భంలో తక్షణమే ఎలా స్పందించాలి, ఛాతిపై ఒత్తిడి, శ్వాస ఇవ్వడం వంటి కీలక అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శనతో డాక్టర్ నాగరాజు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ నేర్చుకోవడం సమాజానికి ఎంతో అవసరం. ఒక చిన్న చర్య ప్రాణాన్ని రక్షించగలదు అని ఆయన అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సాధారణ ప్రజలు కూడా ప్రాణ రక్షక చర్యలు చేపట్టగల నైపుణ్యం సాధించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.జె.పి. ప్రిన్సిపాల్, డాక్టర్ అరుణ్, హెల్త్ అసిస్టెంట్‌లు రాము, బాబు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఏసీపీ విష్ణుమూర్తి సేవలు మరువలేము

### మాల మహానాడు నాయకులు

### దశదినకర్మ కార్యక్రమానికి ప్రముఖుల హాజరు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జై భీమ్ న్యూస్**

ఇటీవల మృతిచెందిన ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి గారి దశదినకర్మ కార్యక్రమం గురువారం ఆయన స్వగ్రామం జుల్లూరుపాడు లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాజకీయ, పోలీస్, మీడియా మరియు సామాజిక రంగాలకు చెందిన అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు. విష్ణుమూర్తి విధి నిబద్ధత, సేవా భావం, ప్రజా పరిరక్షణలో చూపిన కృషితో ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారని మాల మహానాడు నాయకులు పేర్కొన్నారు. ఆయన ప్రజలకు చేరువైన పోలీస్ అధికారిగా, సమాజంలో న్యాయం, ధర్మానికి ప్రతీకగా నిలిచారని స్మరించారు. గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షుడు అంకెశ్వరపు రాంచందర్‌రావు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, ఆశయల్ రాని, కాందారి విద్యాసాగర్, సిద్ధిక్, టీచర్ వెంకన్న, సన్నీ, ఎం.డి. రజాక్, దేవరాజ్ వెంకట్ తదితరులు పాల్గొని విష్ణుమూర్తికి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు విష్ణుమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దివంగత ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అందరూ ఆకాంక్షించారు.

# కాంట్రాక్టుల కోసం, కమిషన్ల కోసం కొట్టుకునే మంత్రులు రాష్ట్రాన్ని ఎలా రక్షిస్తారు

### ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత వహించే మంత్రులు ఇప్పుడు కాంట్రాక్టుల కోసం, కమిషన్ల కోసం ఒకరితో ఒకరు కొట్టుకునే స్థాయికి దిగజారారని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నాయకుడు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో పాలన గందరగోళంగా మారిందని ఆయన అన్నారు. "అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ కొట్టుకుంటున్నారు, అడ్లూరి లక్ష్మణ్, వివేక్ వెంకటస్వామి కూడా తగవులలో ఉన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ ఒకరిపై ఒకరు మాటల యుద్ధం చేస్తున్నారు" అని ప్రవీణ్‌కుమార్ ఎద్దేవా చేశారు. అలాగే "సీతక్క నియోజకవర్గంలో పొంగులేటికి ఏం అవసరమని ఆయన సొంత పార్టీ కార్యకర్తలే అంటున్నారు" అని వ్యాఖ్యానించారు. ఇంతటి పరిస్థితుల్లో "ఇదంతా రాజ్యం నాది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబితే అది ప్రజాస్వామ్యానికి అవమానమని ఆయన విమర్శించారు. ప్రజల కోసం కాకుండా పరస్పర విభేదాలతో, లాభాల కోసం పనిచేస్తున్న ఈ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు త్వరలో సరైన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

# వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్- 2026 నిర్వహణకు కే.యూ ఇంజనీరింగ్ కో ఎడ్యుకేషన్ ఎంపికైంది

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ %-% 2026" హన్మకొండ జిల్లా నిర్వహణకు కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ (కో-ఎడ్యుకేషన్) ఎంపికైంది, అని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమణ ఒక ప్రకటనలో తెలిపారు. "వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ %-% 2026" లో పాల్గొనాలనుకునే విద్యార్థులు మై భారత్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన అవగాహన ఒప్పంద పత్రాల పై వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం సమక్షంలో నెహ్రూ యువకేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేశ్ చింతల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమణ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ నేషనల్ సర్వీస్ స్కీమ్ సమన్వయ అధికారి ఆచార్య ఈసం నారాయణ, కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ డి. శైలజ, ఎం. సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



# నాబార్డ్ స్టేట్ లెవెల్ టెక్నికల్ కమిటీ సమావేశం





**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

హైదరాబాద్ లోని నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) ప్రధాన కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన స్టేట్ లెవల్ టెక్నికల్ కమిటీ (ఎస్. ఎల్. టీ. సి) సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ రోజుల్లో టెక్నాలజీ అనేది అన్ని రంగాలలోనూ మార్పును నడిపిస్తున్న ప్రధాన శక్తి. టెక్నాలజీ అనుసరణ అనేది ఇప్పుడు ఒక ఎంపిక కాదు %-% అది ఒక అవసరం. సహకార సంస్థలు కూడా ఈ మార్పుకు అనుగుణంగా తమ వ్యవస్థలను ఆధునీకరించుకోవడం అవసరం. నాబార్డ్ కూడా పి. ఏ.సి.ఎస్ ల డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుంది. మెంబర్ సర్వీసులు వేగవంతంగా, సులభంగా అందించడానికి, డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడానికి, నాబార్డ్, డీసీసీబీ, రిజిస్ట్రార్ కార్యాలయాల మధ్య రియల్‌టైమ్ రిపోర్టింగ్ చేయడానికి, సైబర్ సెక్యూరిటీ, ఫైనాన్షియల్ ట్రాన్స్పరెన్సీ బలోపేతం చేయడానికి టెక్నాలజీ స్వీకరణ అవసరం. నాబార్డ్ ప్రతిపాదించిన షేర్డ్ సర్వీస్ ఏంటిటీ (ఎస్. ఎస్. ఈ) సంకల్పం సహకార రంగాన్ని బలపరిచే ఒక కీలక కార్యక్రమం. దీర్ఘకాలంలో పి. ఏ. సి.ఎస్ ల స్థిరత్వానికి ఎస్.ఎస్.ఈ కీలకం అవుతుంది. పి.ఏ.సి. ఎస్ లకు సామూహిక సేవలు, సాంకేతిక పరిజ్ఞానం, మరియు ప్రొఫెషనల్ మద్దతు అందించడం దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పి.ఏ.సి. ఎస్ లలో పరిమిత సిబ్బంది సాంకేతిక వనరులు ఉన్నాయి. వేర్వేరు పాక్స్ స్వతంత్రంగా ఆపరేషన్లు నిర్వహించడంలో సమర్థత తగ్గడం, వ్యయాలు పెరగడం జరుగుతోంది. ఈ సమస్యలను పరిష్కరించేందుకు ఎస్.ఎస్. ఈ ఒక సాధనంగా భావించవచ్చు. సహకార రంగం సుస్థిరంగా ఎదగాలంటే సాంకేతిక స్వీకరణతో పాటు షేర్డ్ సర్వీస్ ఎంటిటీ వంటి సమన్వయ ప్రోగ్రామ్‌లు బలపడాలి. నాబార్డ్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మన రాష్ట్రంలో ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తే, పాక్స్ నిజమైన ప్రజా కేంద్రిత, పారదర్శక మరియు లాభదాయక సంస్థలుగా రూపాంతరం చెందుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టార్ కో -ఆపరేటివ్ నంద కిషోర్, నాబార్డ్ సి.జి.ఎం ఉదయ్ భాస్కర్,టీజీ క్యాబ్ ఎం.డి వై.కే రావు,టీజీ క్యాబ్ సి.జి.ఏం జ్యోతి,నాబార్డ్ జి.ఎం.లు గణపతి,సామ్రాట్, దీప్తి, వివిధ జిల్లాల డీసీసీబీ సీఈవోలు వజీర్ సుల్తాన్,నాగభూషణం, శంకర్ రావు,సుబ్రమణ్యం, ఆదిత్య,ఏవీ సూర్య ప్రకాష్, శ్రీనివాస్,సత్యనారాయణ రావు నాబార్డ్,టీజీ క్యాబ్ , డీసీసీబీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# నేడు ఎన్.ఎస్.ఎస్ సమావేశం

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం అద్వర్యం లో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ల సమావేశం, అక్టోబర్ 17 (శుక్రవారం) ఉదయం 10.00 గంటలకు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో నిర్వహిస్తునట్టు, జాతీయ సేవా పథకం సమన్వయ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్ ల సమావేశం అద్యక్షులు ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రం లో గౌరవ అతిథులు గా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి, మై భారత్ పోర్టల్ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్. అన్వేశ్ వ్యవహరిస్తారని, అతిధులు గా జాతీయ సేవ పథకం వరంగల్ కన్వీనర్ డాక్టర్ ఎం.రామ్ బాబు, జాతీయ సేవ పథకం జనగామ జిల్లా కన్వీనర్ డాక్టర్ జంబు, జాతీయ సేవ పథకం మహాహబూబాబాద్ కన్వీనర్ ఎం. అనిల్, జాతీయ సేవ పథకం ములుగు జయశంకర్ భూపాలపల్లి జాతీయ సేవ పథకం కన్వీనర్ హెచ్. ప్రసన్న కుమార్ హాజరు అవుతారు అని తెలిపారు.

# నేడు కే. యూ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో సి.పి.ఆర్‌పై అవగాహన కార్యక్రమం

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ యూనివర్సిటీ ఆరోగ్య కేంద్రం అద్వర్యం లో జాతియా వ్యాప్త "కార్డియో పుల్మనరి రేససిఎషన్ (సి.పి.ఆర్.)" పై అవగాహనా కార్యక్రమం లో భాగంగా అక్టోబర్ 17 (శుక్రవారం) మద్యహ్నం 3.30 నిమిషాలకు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో నిర్వహిస్తునట్టు, యూనివర్సిటీ ఆరోగ్య కేంద్రం మెంబెర్ ఇంచార్జ్ ఆచార్య ఎన్. ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, అతిథులు గా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తో పాటు నగంరం లోని ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రామక శ్రీనివాస్ చే "సి.పి.ఆర్. పై ప్రయోగ పూర్వక అవగాహనా కార్యక్రమం ఉంటుంది అని, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత బోధనా, బోధనేతర సిబ్బంది హాజరు కావాలని ఆచార్య ఎన్. ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గ్రామీణ ప్రైవేట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి జేఏసీ విజ్ఞప్తి

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

టిఎస్ జిపిఈ – ఐపిఎన్ ఆర్ సి, జేఏసీ (తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ప్రైవేట్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో 1995 మార్చి 21 చట్టం ప్రకారం నియామకమైన ప్రైవేట్ గ్రామీణ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అశ్విన్ గౌడ్ నాయక్ ధనంజయ్ బాబు డిమాండ్ చేశారు. గ్రామీణ స్థాయిలో వివిధ ప్రభుత్వ పథకాల అమలులో నిరంతరం సేవలందిస్తున్న ఈ ఉద్యోగులకు తగిన గుర్తింపు, వేతన భద్రత, సేవా నియమావళి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ప్రైవేట్ గ్రామీణ ప్రాజెక్టు ఉద్యోగులు, మండల స్థాయి సిబ్బంది ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, జడ్పీ, ఎఫ్ఎస్సి వంటి స్థానిక సంస్థలకూ సహకరించి పని చేస్తున్నా, ఇంతవరకు వారి ఉద్యోగ భద్రతపై నిర్ణయం తీసుకోకపోవడం నిరాశ కలిగిస్తోందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో 21(3) చట్టం 1995 ప్రకారం ఇలాంటి ఉద్యోగులను శాశ్వతీకరించినట్లు గుర్తుచేస్తూ, తెలంగాణలో కూడా అదే విధానం అమలుచేయాలని జేఏసీ విజ్ఞప్తి చేసింది. 2019లో బిఆర్ఎస్ ప్రభుత్వం సమయంలో కూడా ఈ అంశంపై హామీ ఇచ్చినప్పటికీ, ఇంకా అమలు జరగలేదని పేర్కొంది. ఈ క్రమంలో ప్రస్తుత ప్రభుత్వం 2024లో వాగ్దానం చేసినట్లుగా చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు కోరారు. రాష్ట్రంలో సుమారు 35 వేల మంది గ్రామీణ ప్రైవేట్ ఉద్యోగులు సేవలందిస్తున్నారని, వీరిని గుర్తించి శాశ్వత ఉద్యోగులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# 100 ఫీట్ రోడ్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సి.పి.ఎం మండల కార్యదర్శి వీరన్న నాయక్ డిమాండ్



**(హనుమకొండ), జై భీమ్ న్యూస్**

కే.యూ. సి 100 ఫీట్ రోడ్ సమ్మయ్య నగర్ తులసి బార్ ఇంజనీరింగ్ కాలనీ ప్రెసిడెన్సీ స్కూల్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టాన్ని ఏర్పాటు చేయాలి: సిపిఎం డిమాండ్‌లి ఈరోజు తులసి బార్ ఏరియాలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం వి రాజు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి వీరన్న పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కే యూ సి 100 ఫీట్ రోడ్ సెంట్రల్ లైటింగ్ సిస్టం గత మూడు సంవత్సరాల నుండి ఏర్పాటు చేయలేదు హన్మకొండ పట్టణానికి అనేక కాలనీలకు వెళ్లడం కోసం ఈ రోడ్డు ఎప్పటికీ రద్దీగా ఉంటుంది ఎక్కువ వెహికల్స్ రావడం వలన రాత్రి సమయంలో లైటింగ్ లేని కారణంగా ప్రమాదాలు జరిగి చాలామంది చనిపోయారు.సమయ నగర్ ప్రాంత ప్రజలు సెంట్రల్ లైసెన్స్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని నిరాహార దీక్షలు రాస్తారోకోలు చేశారు.పాలకులు వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు చేయలేదు.మున్సిపల్ డిపార్ట్మెంట్ కి కుడా డిపార్ట్మెంట్ కి అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చారు.ఇప్పటికైనా అర్జెంటుగా సెంట్రల్ లైటింగ్ సిస్టాన్ని సమ్మయ్య నగర్ బ్రిడ్జి మీద జాలి ఫెన్సింగ్ ను ఏర్పాటు చేయాలని సమయ నగర్ లో పాత కరెంట్ లైన్ పోళ్లను కొన్నిటిని,మార్చి కొన్నిటిని మార్చలేదు సమ్మె నగర్ 100 ఫీట్ రోడ్ కి సైడ్ డ్రైనేజీ వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ హన్మకొండ మండల పశ్చిమ కమిటీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది.లేనియెడల ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు టీ. వెంకన్న, రాధిక, రమేష్ చారి, ఇతర నాయకులు లాలు, సాంబయ్య, మంజుల, మానస, స్వప్న, సమ్మయ్య, వీరాచారి, తదితరులు పాల్గొన్నారు



# పోషణ మాసం ముగింపు ఉత్సవంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్. కడియం కావ్య






**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ముందు కెళ్తోందని వరంగల్ ఎంపీ డాక్టర్. కడియం కావ్య అన్నారు. అందుకోసం ప్రతి ఏడాది పోషణ్ అభియాన్ పేరిట మాసోత్స వాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. హనుమకొండ మిలీనియం కన్వెన్షన్ లో గురువారం ఐ.సీ.డీ.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం ముగింపు ఉత్సవానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు సమాజంలో పోషణ పై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని చెప్పారు. ఐసిడిఎస్ లబ్ధిదారులైన గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగుపరిచినట్లయితే మన భావితరాల పిల్లలు ఆరోగ్యంగా జన్మనివ్వడం జరుగుతుంది అన్నారు. భావితరాలు పోషణ లోపం లేకుండా ఆరోగ్యవంతమైన తెలంగాణ ఏర్పడుతుందన్నారు. ఒక కుటుంబం ఆరోగ్యంగా ముందుకు వెళ్లాలంటే కుటుంబంలో మహిళల పాత్ర ప్రత్యేకమని అన్నారు. పోషణ మాసంలో భాగంగా ఏర్పాటుచేసిన కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్, గర్భిణీలకు సామూహిక సీమంతాలు, ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్నప్రాసనలు, అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యకి నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసంలోఎం.పీ డాక్టర్. కడియం కావ్య పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీ.ఎం.హెచ్.ఓ, డి. డబ్ల్యూ. ఓ, ప్రిన్సిపల్ సైంటిస్ట్ కెవికె, అంగన్వాడీ టీచర్లు సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ పీ.జీ కళాశాలలో ఎం.బీ.ఏ ,ఎం.సీ.ఏ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

తెలంగాణ ఐ.సెట్ - 2025 కన్వీనర్ విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా, 2025-26 విద్యా సంవత్సరానికి కాకతీయ విశ్వవిద్యాలయం, సుబేదారి, యూనివర్సిటీ పి.జి. కళాశాల లో ఎం.బీ.ఏ, ఎం.సి.ఏ కోర్సులలో కొన్ని సీట్ లు ఉన్నాయి అని. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో 17 అక్టోబర్ 2025 నుండి 21 అక్టోబర్ 2025 వరకు స్పాట్ అడ్మిషన్ కోసం ఎం.బీ.ఏ,ఎం.సీ.ఏ కోర్సులలో సీట్ లు రాని అభ్యర్థులు ఈ కళాశాలలో హాజరు కావచ్చు అని, సీట్ ల ఖాళీల వివరాలు కళాశాల నోటీసు బోర్డు మరియు %స్త్రఉషెవ్.అఉఎ.ఉఅ% వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అడ్మిషన్లు టీ.జీ.ఐ.సెట్ క - 2025 సమన్వయకర్త మార్గదర్శకాలకు అనుగుణంగా ఇవ్వబడతాయి అని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. నరసింహా చారి ఒక ప్రకటనలో తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిల్మ్ మరియు విద్యార్థులకు వ్యాస రచన పోటీలకు ఆహ్వానం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**జై భీమ్ న్యూస్, (హన్మకొండ)**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి, విద్యార్థులకు వ్యాసరచన పోటీలకు సంబందించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21నుండి పలు కార్యక్రమాలను నిర్వహించబడుతాయని తెలిపారు.ఇందులో భాగంగా విద్యార్థులతో పాటు,యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిల్మ్స్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు,పోలీసు విధుల్లో పోలీసుల ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (03) ఫోటోలు, తక్కువ నిడివి (03 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 25వ తేదీ లోపు జిల్లా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్,10 %ఇ% 8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వో కు అందజేయాలన్నారు.

ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు..

మూడనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన. ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ. ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను, సైబర్ నేరాలు ఈవ్ టీజింగ్,ర్యాగింగ్ మత్తు పదార్థాల సేవనం వాటి అనర్దాలు, అవగాహన , పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2024 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు,షార్ట్ ఫిల్మ్ లు మాత్రమే పంపించాల్సి వుంటుంది. ఈ నెల 25 వ తారీఖు లోపు వరంగల్ సీ.పీ కార్యాలయంలోని పి. ఆర్.ఓ కు అందజేయాల్సి వుంటుందని తెలిపారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు..

పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు (ఎస్సెయ్ రైటింగ్ కాంపిటీషన్) నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు,ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని తెలియజేసారు.విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని,ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది అంతే కాకుండా జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు కూడా ప్రదానం చేయబడతాయని అన్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా,రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని సీ.పీ సూచించారు.

వ్యాసరచన అంశం (ఎస్సెయ్ టాపిక్)..

డ్రగ్స్ మేనస్: రోల్ అఫ్ పోలీస్ ఇన్ ప్రెవేన్షన్ అండ్ హౌ స్టూడెంట్స్ కెన్ స్టే అవే ఫ్రమ్ డ్రగ్స్.. (డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు) పోటీలో పాల్గొనే విధానం

కింద ఇవ్వబడిన లింక్‌పై క్లిక్ చేసి పాల్గొనండి : https://forms.gle/jaWLdt2yhNrMpe3e , మీ పేరు, విద్యార్హత, ఇతర వివరాలు నమోదు చేయండి. 3. వ్యాసాన్ని పేపర్‌పై రాసి, దానిని చిత్రం (ఇమేజ్) లేదా పి.డి.ఎఫ్ ఫార్మాట్‌లో (500 పదాలు మించకూడదు) అప్‌లోడ్ చేసి సబ్మిట్ చేయండి. మరిన్ని వివరాల కోసం 8712685050 నెంబర్ ద్వారా పీ.ఆర్.ఓ ను సంప్రదించాలన్నారు.సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహించబోయే కార్యక్రమాలలో,పోటీలలో విధ్యార్థులతో పాటు,ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయాల్సిందిగా వరంగల్ సీపీ పిలుపునిచ్చారు.



# హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్






**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ గురువారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌ను తొలి సారిగా సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్‌ను కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ చేరాలా తదితర అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి ఆహ్వానించారు. తరువాత కమిషనర్ స్టేషన్ పరిసరాలను, రికార్డులను, పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను సమీక్షించారు. హసన్‌పర్తి స్టేషన్ పరిధిలోని గ్రామాల పరిస్థితులు, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల రకాలు, నేరాల ధోరణిపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. రౌడీ షీటర్లు, అనుమానితుల జాబితా, నేరాల నియంత్రణకై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. అంతేకాకుండా హనుమకొండ %-% కరీంనగర్ ప్రధాన రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై సీపీ ప్రత్యేకంగా ఆరాతీశారు. ప్రజల భద్రత కోసం ట్రాఫిక్ నియంత్రణలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే అదనపు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ ఎ బాధితులకు పారదర్శకంగా న్యాయం అందించాలనే లక్ష్యంతో ప్రతి పోలీసు అధికారి నీతి, నిజాయితీతో విధులు నిర్వర్తించాలి. ప్రజల విశ్వాసం పోలీసుల శక్తి. ప్రజా ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలి అని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో పరస్పరంగా మాట్లాడి, వారి అవసరాలు, సౌకర్యాలపై ఆరా తీశారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డు నిర్వహణ విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కమిషనర్ పర్యటనలో పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ విద్యార్థులకు అందించాల్సిన కనీస సదుపాలపై జిల్లా కలెక్టర్ సత్య శారదా సమీక్షా

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, విద్యార్థులకు అందించాల్సిన కనీస సదుపాయాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం కలెక్టరేట్ లో మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే దేవాలయాలుగా నిలవాలన్నారు. పాఠశాలల నిర్వహణ, శుభ్రత, మౌలిక వసతుల కల్పన, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, ఫర్నిచర్, డిజిటల్ తరగతుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు మంచి పరిసరాలు కల్పిస్తేనే వారు విద్యలో పురోగతి సాధించగలరన్నారు. పాఠశాలల్లో వసతుల కల్పన, ఎఫ్ ఆర్ సి ద్వారా విద్యార్థుల హాజరు,విద్యార్థుల యుడైస్, అపార్ లో నమోదు, మధ్యాహ్న భోజన పథకం,యూనిఫామ్ లు, పాఠ్యాచరణ అమలు తదితర అంశాలపై కలెక్టర్ విశ్లేషణాత్మకంగా చర్చించారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు





తమ పాఠశాల అభివృద్ధిపై వ్యక్తిగత బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. మండల విద్యా అధికారులు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా స్థాయికి నివేదించాలని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే లక్ష్యాలను నిర్దేశించుకోని వాటి సాధన దిశగా కృషి చేయాలన్నారు. ప్రాథమిక తరగతులలోనే తెలుగు, ఇంగ్లీష్ చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్?? వంటి కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి రావాలన్నారు. ప్రణాళికాబద్ధంగా విద్యార్థులకు బోధించి 10వ తరగతి లో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టే విధిగా ఏర్పాటు చేసి ఏమైనా సమస్యలుంటే కంప్లైంట్ బాక్స్ లో వేసేలా విద్యార్థులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్యనాయుడు, ఏ. ఎస్. ఓ వేణుగోపాల్ మండల విద్యా శాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు."

## డాక్టర్. శాగంటి శ్రీనివాస్ కే.యూ మహిళ ఇంజనీరింగ్ కళాశాల కేర్ టేకర్ గా నియామకం



**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**



కాకతీయ విశ్వవిద్యాలయం మహిళ ఇంజనీరింగ్ కళాశాల కేర్ టేకర్ గా డాక్టర్ శాగంటి శ్రీనివాస్ ను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. బిక్షాలు సూపర్ డెంట్ బి. వీరు నాయక్ గురువారం నియమించారు. శ్రీనివాస్ గతంలో దూర విద్యా కేంద్రం కేర్ టేకర్ గా రెండు పర్యాయాలు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గాను పనిచేశారు. శ్రీనివాస్ దూర విద్యా కేంద్రం ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా మూడుసార్లు గెలుపొందారు. ప్రస్తుతం దూరవిద్యా కేంద్రం అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. శ్రీనివాస్ నియామకం పట్ల ఇంజనీరింగ్ కళాశాల బోధనేతర సిబ్బంది సంజయ్, యాదగిరి, రాజేష్, తిరుమల్ సింగ్, సాయి, ఫిరోజ్, సుమన్, తాజ్, మధు తదితరులు శ్రీనివాస్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**





**(వరంగల్) జై భీమ్ న్యూస్**

వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గురువారం వరంగల్ లో నిర్మాణంలో ఉన్న వరంగల్ సూపర్ స్పెషాలిటి హాస్పటల్ ను కలెక్టర్ సందర్శించి సంబంధిత అధికారులతో సమావేశమై పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా భవనంలోని సివిల్, ఎలక్ట్రికల్ పనుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. ప్రతి అంతస్తు లోని నిర్మాణ స్తితి గతులను తెలుసుకొని, అట్టి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, వైద్య పరికరముల అమరికను, మంచినీటి సౌకర్యాలు, రోడ్ల నిర్మాణం, మురుగు నీటి పారుదల తదితర గురించి తెలుసుకున్నారు. వివిద శాఖాధిపతులలో వారి శాఖలకు కేటాయించిన స్థలములో మార్పులు, ఇతర అవసరాల గురించి చర్చించారు. ప్రతి దశలో పనుల పురోగతిని తనిఖీ చేస్తూ, అవసరమైన మౌలిక వసతులను సమకూర్చేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో యం.జి.యం. హాస్పటల్ సూపరింటెండెంట్ కిషోర్, కె.ఎం.సి ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఆర్.ఎం.వోలు, వివిధ విభాగాల అధిపతులు, ఆర్.అండ్. బి, డిపార్ట్మెంట్ ఇజనీర్లు, ఎల్.అండ్. టి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హాసన్ పర్తి మండల సీనియర్ రిపోర్టర్ కనుకుంట్ల సతీష్ కి పితృవియోగం

**హసన్ పర్తి జై భీమ్ న్యూస్**



హసన్ పర్తి మండల సీనియర్ రిపోర్టర్(ఫోటోగ్రాఫర్) కనుకుంట్ల సతీష్ కి పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి కనుకుంట్ల ముత్తయ్య గురువారం రోజున స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. దివంగత ముత్తయ్య మృతదేహాన్ని చివరి దర్శనార్థం స్వగృహంలో ఉంచగా, మండల వ్యాప్తంగా పత్రికా మిత్రులు ఎలుకరాజు సదానందం, అహ్మద్, వి. ఓదెలు, కందుకూరి సంజీవయ్య, తాళ్లపెల్లి కుమారస్వామి, తంగేళ్లపెల్లి సాంబమూర్తి, అనిల్ కాందారి, దాడి చిరంజీవి, బాబు, సంపత్, రవీందర్ లతో పాటుగా రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు, బంధువులు, ఫోటోగ్రాఫర్లు కలిసి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మరణ వార్త తెలిసిన సహచర జర్నలిస్టులు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు ముత్తయ్య సేవలను స్మరించారు. దివంగత కనుకుంట్ల ముత్తయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్లు ఉపాధి హామీ పథకం అమలు పురోగతి పై సమీక్ష





**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ లో గురువారం నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్లు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈ.జి.ఎస్), గ్రామ పంచాయతీలలో ట్యాక్స్ కలెక్షన్ , పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ వర్క్స్ పువగతి పై నిర్వహించిన సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జడ్పీ సీ.ఈ.వో , ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి రాంరెడ్డి , డిప్యూటీ కమిషనర్ ప్రసన్న, హౌసింగ్ పి.డి గణపతి, డి.పి.ఓ కల్పన, పి.ఆర్.ఇ.ఇ ఇజ్జగిరి పాల్గొని సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిర్ణీత గడువులోపు ఇండ్లను పూర్తి చేయాలని పేర్కొన్నారు. జిల్లా లో మొత్తం 9457 కు గాను ఇప్పటివరకు 4941 గ్రౌండింగ్ కాగా ఇంకనూ 4516 పెండింగ్ లో ఉన్న ఇండ్లకు స్వయం సహాయక గ్రూపులలో రుణాలు ఇప్పించి వారిని ప్రోత్సహించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ లో పని దినాలు కల్పించుటకు జాబ్ కార్డులు అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఆలస్యం అవుతున్న మండలాలను ఫీల్డ్ క్షేత్ర స్థాయి లో పర్యటించి అందుకు పనులు పురోగతి పెంచాలని సంబందిత అధికారులను ఆదేశించారు. లబ్దిదారులకు స్టేజ్ ల వారిగా అందవలసిన నిధుల సకాలం లో అందేలా చూడాలని. సిమెంట్, ఇసుక, ఇటుక తదితర సామగ్రి సరఫరా కు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు చెల్లించే లా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మండలంలో పెండింగ్ జాబితాను సిద్ధం చేసి అక్టోబర్ 31 వరకు జిల్లా టార్గెట్ పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. ఈ సందర్భంగ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి. ఎస్) పథకం పై గ్రామస్థాయిలో ఉపాధి అవకాశాలను పెంచే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని,జల శక్తి అభియాన్ జల్ సంచాయి జన్ భాగిదారి లో భాగంగా నీటి సంరక్షణ, నీటి నిలువ, చెక్ డ్యాం, చిన్న ఊట కుంటలు, నీటి నిలువ కందకాలు, రైతుల పొలాలలో సేద్యపు కుంటలు, చెరువుల పునరుద్ధరణ, రోడ్డు మరమ్మత్తులు, టాయిలెట్స్ నిర్మాణం, సి.ఆర్.డి వర్క్ యాక్షన్ ప్లాంట్ లో పశు వుల పాక, గొర్ల/ మేకల షెడ్లు, కోళ్ల పాక, అజోలా, వర్మి/ నాడెప్ కంపోస్టు పిట్ మొదలైన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పథకం కింద చేపట్టే పనులు స్థానిక అవసరాలకు అనుగుణంగా, శాశ్వత ప్రయోజనాలను అందించేలా ఉండాలని సూచించారు.నూతన అభిరుద్ది వంటి శాశ్వత ప్రయోజనకర పనులను చేపట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ, వృక్షారోపణ, చెరువుల పునరుద్ధరణ, రోడ్డు మరమ్మత్తులు, పంచాయతీ స్థాయిలో గ్రామాల శు భ్రతా పరిశుభ్రత కార్యక్రమాలు వంటి సృజనాత్మక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కార్మికులకు సమయానికి వేతనాలు చెల్లించడంతో పాటు పనుల నాణ్యతను నిర్ధారించాలన్నారు. ప్రతి మండలంలో అమలవుతున్న పనులపై మానిటరింగ్ కమిటీల ద్వారా క్రమం తప్పని సమీక్షలు జరపాలని ఆదేశించారు. ఈ.జీఎ.స్ పనులలో టాయిలెట్ నిర్మాణానికి ప్రభుత్వ పాఠశాలల లో అవసరం ఉన్నచోట నిర్మించుటకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా విద్యా శాఖ అధికారి కి పలు సూచనలు చేశారు. జల శక్తి అభియాన్ పై ఎక్కువ ఫోకస్ పెట్టి గ్రామీణ ప్రాంతాలలో "ప్రధాన మంత్రి ఆవాస్ యోజన %-%గ్రామీణ" లలో డ్రైనేజీ వ్యవస్థ మరియు ఇంకుడు గుంతల నిర్మాణం సృజనాత్మకతను ఉపయోగించి ఏర్పాటు చేయుటకు ఇంజనీరింగ్ అధికారులు కొత్త ధనాన్ని సంతరించేలా గ్రామీణ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎం.పీ.డీ.వోలు, ఎం.పీ.వోలు,హౌసింగ్ ఏ.ఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బీదర్‌లో రాష్ట్ర స్థాయి బుద్ధ భీమా పాటల పోటీలు



**బీదర్ జై భీమ్ న్యూస్ (కర్ణాటక) :**

మంగళవారం రోజున డాక్టర్ చెన్నబసవ పట్టదేవరు జిల్లా రంగ మందిర్ కర్ణాటక పంచశీల సాహిత్య కళా సమితి బీదర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బుద్ధ భీమా పాటల సంగీత పోటీలు ఘనంగా నిర్వహించారు. పురుషుల విభాగంలో మొదటి స్థానం: సునీల్ కుమసాగి సహచరులు జై భీమ్ సంఘ కుమసాగి బీజాపూర్ జిల్లా (21,000) బహుమతి పొందారు. రెండవ స్థానం: మారుతి కాంతి సహచరులు ప్రబుద్ధ భారత కళా సాహిత్య పరిషత్ బీదర్ (10,000) బహుమతి పొందారు. మూడవ స్థానం: సుభాష్ బెంద్రే సహచరులు భీమ సంస్కృతి గాయన పార్టీ ఔరా (5,000) బహుమతి పొందారు. మహిళల విభాగంలో మొదటి స్థానం: పునీతా గైక్వాడ్ సహచరులు మాతోశ్రీ రమాబాయి మహిళా సంఘ బ్యాంక్ కాలనీ బీదర్ (10,000) బహుమతి పొందారు. రెండవ స్థానం: సవితా అంబేద్కర్ భజన సంఘం మీనకెర చిటగుప్ప (5,000) బహుమతి పొందారు. మూడవ స్థానం: మహానాయక్ భజన సంఘం వల్దొడ్డి బీదర్ (3,000) బహుమతి పొందారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా సీనియర్ రచయిత ఎస్.ఎం. జనవాడకర్, సీనియర్ కళాకారుడు భీమ్ షాహిర్ కాళిదాసు సూర్యవంశీ మరియు కళాకారుడు బబ్రువాహన బెళమాగి న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక పంచశీల సాహిత్య కళా సమితి గౌరవాధ్యక్షుడు అర్జున్ కంచె, అధ్యక్షుడు లక్ష్మణ్ కంచె ప్రధాన కార్యదర్శి సూర్యకాంత్ బాడిగేర్, సీనియర్ నాయకులు వైజినాథ్ సూర్యవంశీ, న్యాయవాది బి. కృష్ణప్ప, ఆర్‌పీఐ (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ గోర్నాల్‌కర్, ప్రముఖ సంజుకుమార్ డాకులగీ, అరుణ్ పటేల్, అంబదాస మాలగన్, సుదర్శన్ మాలగన్, కమిటీ సభ్యులు దశరథ, లాలప్ప, అశోక్ షిండే, అశోక్ (ఎస్), రాజ్‌కుమార్, నామ్‌దేవ్, దశరథ, కల్లప్ప, తుకారాం నేలగి, నరసింగ చిట్టా, శంకర్, షణ్ముఖ్, నరసింగ చిద్రి, నాగేంద్ర, బాబూరావు, శరణప్ప, శివరాం తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాల శాఖ ద్వారా అందించాలి

**రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి**







**(వరంగల్) జై భీమ్ న్యూస్**

నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి కార్యాలయం నుండి ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వి.సిలో డి.ఆర్.ఓ ఆర్.డీ.ఓ వరంగల్ ఇన్చార్జ్ విజయలక్ష్మి, నర్సంపేట ఆర్డీ.ఓ ఉమారాణి సంబంధిత తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమాలను తప్పనిసరిగా పాటించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్టరింగ్ అథారిటీ సమావేశం**

**హన్మకొండ జై భీమ్ న్యూస్**

జిల్లాలోని ప్రైవేట్ క్లినిక్ లు, ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమాలను తప్పనిసరిగా పాటించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్టరింగ్ అథారిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఐఎంఏ, తానా, గైనకాలజిస్ట్ అసోసియేషన్, డెంటల్, ఆయుర్వేదిక్, హోమియో, యునాని, ఫిజియోథెరపి అసోసియేషన్ల ప్రతినిధులతో ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకు క్లినిక్ లు, ఆసుపత్రుల ఏర్పాటు, నిర్వహణ, అనుమతులు, ఫీజుల పట్టిక, ఫైర్ సేఫ్టీ, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆసుపత్రులు, క్లినిక్ లు నిర్వహించవద్దని, చట్టం నియమాలకు అనుగుణంగా నిర్వహించడంలో అసోసియేషన్లు సహకరించాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయని, వీటిపై తరచుగా ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. ఆసుపత్రిల వద్ద సరైన పార్కింగ్ స్థలం ఉండే విధంగా ఆసుపత్రుల యాజమాన్యాలు చూసుకోవాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సి సర్టిఫికెట్ ను తప్పనిసరిగా తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే ఆసుపత్రులకు అనుమతులు ఇవ్వబడతాయన్నారు. అదేవిధంగా కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి) మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ చార్జీలను ఆసుపత్రుల వద్ద తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవల నిమిత్తం ఆస్పత్రులు, క్లినిక్ లకు వచ్చే రోగులకు రాసే చీటీ లో కాంపోజిషన్ తో పాటు మందుల వివరాలు అర్థమయ్యే విధంగా పెద్ద అక్షరాల(క్యాపిటల్ లెటర్స్)తో చీటీలో వైద్యులు తప్పనిసరిగా రాయలన్నారు. ప్రతి ఆసుపత్రిలో వైద్య సేవల రుసుమును తెలియజేసే విధంగా ఛార్జీల పట్టిక ప్రదర్శించాలన్నారు. సమావేశంలో చర్చించిన విధంగా ఛార్జీ ల పట్టిక ప్రదర్శనతో పాటు, క్యాపిటల్ లెటర్స్ తో ప్రిస్క్రిప్షన్ రాసే విధంగా ఐఎంఏ, తానా అసోసియేషన్ల సభ్యులకు తెలియజేస్తామని ఆ అసోసియేషన్ల ప్రతినిధులు కలెక్టర్ కు సమాధానమి చ్చారు. ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జిమ్ సెంటర్లు, అవసరమైన ఇతర చోట్ల సిపిఆర్ ప్రాముఖ్యతను గురించి తెలియజేస్తూ శిక్షణ ఇవ్వడానికి అసోసియేషన్లు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ఆరోగ్యాంశాలకు సంబంధించి ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించడానికి భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ విషయమై అసోసియేషన్ లప్రతినిధులు స్పందిస్తూ ఆరోగ్య అంశాలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలలో పాల్గొంటామని తెలియజేశారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా ఎక్స్ రేలు నిర్వహించిన అలాగే న్యూట్రిషన్ కిట్లు అందించిన ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేశార. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగార్జున రెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, గైనకాలజిస్ట్ ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ రాధిక, ఐడిఏ అధ్యక్షుడు డాక్టర్ ప్రీతం రెడ్డి, ఆయుర్వేదిక్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ రవీందర్, హోమియో అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ సుధాకర్ రావు, ఫిజియోథెరపీ అసోసియేషన్ ప్రతినిధి సురేష్ కుమార్, స్టాటిస్టికల్ అధికారి ప్రసన్న కుమార్, డెమో అశోక్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# కారు గుర్తుకు ఓటు వేద్దాం..

**మాగంటి సునీత గోపినాథ్ గారిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం..ఎర్రబెల్లి దయాకర్ రావు**

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ కి మద్దతుగా మదురానగర్ లో ఇంటి ఇంటి ప్రచారంలో ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాద్ నగర అభివృద్ధికి కే.సీ.ఆర్ చేసిన కృషిని ఓటర్లకు గుర్తు చేశారు. బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ని భారీ మెజార్టీతో గెలిపించి, జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి పరంపర కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, మదురానగర్ బూత్ కమిటీ సభ్యులు, పాలకుర్తి,వర్ధన్నపేట నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# "నా ఆలోచనలు" పుస్తకాన్ని ఆవిష్కరించిన కేటీఆర్



### యువ రచయితలను ప్రోత్సహించాలని కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం నా ఆలోచనలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని కాకతీయ విశ్వవిద్యాలయం బీఆర్ఎస్వీ నాయకుడు పిన్నింటి విజయ్ కుమార్ రచించారు. రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని రచయితను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన చెప్పారు తెలంగాణ ఉద్యమం, ప్రాంతీయ, జాతీయ రాజకీయాలపై స్పష్టమైన అవగాహనతో పిన్నింటి విజయ్ రాసిన వ్యాసాలు లోతైన ఆలోచనలకు నాంది పలికాయి. ఆ వ్యాసాల సమాహారంగా 'నా ఆలోచనలు' అనే పుస్తక రూపంలో తీసుకురావడం ఒక గొప్ప ప్రయత్నం. పుస్తక పఠనం తగ్గిన ఈ రోజుల్లో యువత ఇలాంటి సృజనాత్మక రచనలకు ముందుకు రావడం చాలా ఆనందకరం అని అన్నారు. కేటీఆర్ విజయ్ కుమార్ ధోరణిని ప్రశంసిస్తూ, ఇలాంటి యువ రచయితలను సమాజం ప్రోత్సహించాలి. పుస్తకాలు రాయడం అంటే ఆలోచనలను పంచుకోవడం, ఆలోచింపజేయడం. అది సమాజ అభివృద్ధికి దోహదపడుతుంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఉప ముఖ్యమంత్రి డా. రాజయ్య, మాజీ విప్ బాల్క సుమన్, శేరి సుభాష్ రెడ్డి తదితరులు విజయ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగ బాలు (బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు), జెట్టి రాజేందర్ (కాకతీయ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి), రాజేష్ నాయక్, ప్రశాంత్, అభిషేక్, నితిన్, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు. కేటీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించబడిన ఈ పుస్తకం యువతలో చర్చనీయాంశంగా మారింది.

## హసన్‌పర్తి గర్ల్స్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో సమాచారం హక్కు చట్టం బోర్డు లేకపోవడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హసన్‌పర్తి మండలంలో ఉన్న గర్ల్స్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ భవనం వద్ద సమాచార హక్కు చట్టం%-%2005 ప్రకారం తప్పనిసరిగా ఉండవలసిన సమాచార హక్కు బోర్డు (ఆర్టీఐ డిస్ప్లే బోర్డు) కనిపించడం లేదని స్థానికులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నియమావళి ప్రకారం, ప్రతి విద్యాసంస్థలో ప్రజా సమాచార అధికారి (పిఐఓ), అప్పీల్ అధికారి వివరాలతో కూడిన బోర్డు స్పష్టంగా ప్రదర్శించాలి. అయితే, కళాశాల ప్రధాన గేటు వద్ద లేదా కార్యాలయ ప్రాంగణంలో ఎక్కడా ఆ బోర్డు కనబడకపోవడం పట్ల విద్యార్థి సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. సమాచార హక్కు చట్టం ప్రజలకు పారదర్శక పాలనను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఈ విధమైన నిర్లక్ష్యం చట్ట ఉల్లంఘన కిందకు వస్తుందని విద్యా కార్యకర్తలు పేర్కొన్నారు. స్థానికులు కళాశాల ప్రిన్సిపల్, జిల్లా ఇంటర్ ఎడ్యుకేషన్ అధికారి వెంటనే స్పందించి ఆర్టీఐ బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రేషన్ బియ్యం పక్కదారి పడితే చర్యలు తప్పవు ... తాసిల్దార్ బాబ్జి ప్రసాద్

**ఖమ్మం జై భీమ్ న్యూస్ :-**

చింతకాని మండలం పరిధిలోని పందిలపల్లి ఎఫ్ పి షాప్ ను తనిఖీ చేసినా తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ సదర్ డీలర్ షాపు నందు నేమ్ ప్లేట్ బోర్డులకు ఏర్పాటు చేయాలని సూచించారు, లబ్ధిదారులకు సహకాలంలో రేషన్ బియ్యం ఇవ్వాలని సరిపడేంత రేషన్ బియ్యం నిల్వఉంచాలని తగు సూచనలు చేశారు... బియ్యం అక్రమ రవాణా లాంటివి జరిపితే వెంటనే చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ హెచ్చరించారు... నూతన రేషన్ కార్డు దరఖాస్తులు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.. రేషన్ బియ్యం కి వచ్చే లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలనిఅన్నారు .. తాసిల్దార్ వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఏకవీర, జగదీష్ పాల్గొన్నారు.





## ధాన్యం, పత్తి, మక్క కొనుగోలు పై సమగ్ర కార్యాచరణ.కలెక్టర్ డాక్టర్ సత్య శారదా






**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

వరంగల్ జిల్లా వ్యవసాయ పరిధిలో వచ్చే ధాన్యం, పత్తి, మక్క (మైజ్) పంటల కొనుగోలు ప్రక్రియపై కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా గురువారం ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సమీక్షా సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, పంటల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ధాన్యం, పత్తి, మైజ్ తదితర పంటలను ప్రభుత్వ మద్దతు ధరలపై కొనుగోలు చేయడంలో ఏ విధమైన ఆలస్యం చోటు చేసుకోకూడదని, ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు రైతు పంట నమోదు, కొనుగోలు కేంద్రాల లభ్యత, మద్దతు ధరలు, తూకపు యంత్రాల సక్రమ వినియోగం, శుద్ధి, టార్పాలిన్స్, గోదాములు వంటి అంశాలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రజాప్రతినిధులు, రైతు సమాఖ్యల సహకారంతో సమాచారాన్ని గ్రామ స్థాయిలో చేరాలని సూచించారు. కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడకుండా నీటి, విశ్రాంతి, మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ప్రతి మండల వ్యవసాయ అధికారి తాము పర్యవేక్షించే ప్రాంతంలోని కొనుగోలు కేంద్రాల పనితీరును నిత్యం పరిశీలించాలని కలెక్టర్ గారు ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ , జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ,మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ రంజిత్ రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి,, మండల వ్యవసాయ శాఖాధికారులు,ఎం.ఈ.ఓ లు, హెచ్.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు చేరుకున్న ప్రధాని మోడీ

### ఓర్వకల్లు విమానాశ్రయంలో ఘనస్వాగతం

**కర్నూలు,అక్టోబర్16(జై భీమ్ న్యూస్):**

ఒకరోజు పర్యటన కోసం ప్రధాని నరేంద్ర మోదీ గురువారం కర్నూలులోని ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా బరువు బాగా తగ్గిపోయావంటూ మంత్రి నారా లోకేశ్‌తో ప్రధాని నరేంద్ర మోదీ సరదా వ్యాఖ్యలు చేశారు. లోకేశ్‌తో మోదీ మాట్లాడుతూ గతసారి చూసినప్పటికంటే ఇప్పుడు చాలా బరువు తగ్గావు. త్వరలోనే మీ నాన్నలా తయారవుతావని వ్యాఖ్యానించారు. ఇక్కడి నుంచి మోదీ హెలికాప్టర్‌లో సున్నిపెంట చేరుకున్నారు. హెలికాప్టర్‌లో మోడీ వెంట సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెళ్లారు. రోడ్డుమార్గంలో శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి దర్శనానికి వెళ్లారు. మధ్యాహ్నం శ్రీశైల మల్లన్న క్షేత్రంలో దర్శించుకున్నారు. అనంతరం అక్కడి నుంచి హెలికాప్టర్‌లో నన్నూరుకు చరుకున్నారు. రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' బహిరంగ సభకు హాజరయ్యారు.



## బీసీ రిజర్వేషన్ బిల్లు పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు





**జై భీమ్ న్యూస్ (న్యూఢిల్లీ)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోపై దాఖలైన పిటిషన్?ను కొట్టివేసింది సుప్రీంకోర్టు. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. 2025, అక్టోబర్ 16వ తేదీన ఈ పిటీషన్?పై విచారణ చేసిన సుప్రీంకోర్టు దాన్ని డిస్మస్ చేసింది. హైకోర్టులో కేసు పెండింగ్?లో ఉన్నందునా పిటిషన్?ను విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. పాత రిజర్వేషన్లపై ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. హైకోర్టులో తదుపరి విచారణ కొనసాగుతుందని స్పష్టం చేసింది. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 9ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ జీవోపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2025, అక్టోబర్ 13న అర్ధరాత్రి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన బెంచ్ గురువారం (అక్టోబర్ 16) విచారణ చేపట్టింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రక్రియ పూర్తిగా చట్టబద్ధంగా, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు తగ్గట్టుగా శాస్త్రీయంగా జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం తరుపున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. కులగణన సర్వేలో బీసీల జనాభా 57.6 శాతం ఉన్నట్టు తేలిందని, దాని ఆధారంగా 42% రిజర్వేషన్లు కల్పించాలని కమిషన్ సిఫార్సులు చేసిందని.. బీసీ కమిషన్ సిఫార్సుల మేరకే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించామని కోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. తెలంగాణ ప్రభుత్వ వాదనలతో ఏకీభవించకుండా పిటిషన్?ను కొట్టివేసింది. హైకోర్టులో కేసు పెండింగ్?లో ఉన్నందునా పిటిషన్?ను విచారణకు స్వీకరించలేమని.. అక్కడే తేల్చుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. పాత రిజర్వేషన్లపై ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. హైకోర్టులో తదుపరి విచారణ కొనసాగుతుందని స్పష్టం చేసింది.

## వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్

### వ్యూస్ మాయలో విలువలు మరిచిపోతే ఎలా ?
### చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం సమంజసమా
### చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ ఉంటే నేరం
### ఇలాంటి వాటిని తొలగించండి..భవిష్యత్‌లో పెట్టకండి
### లేదంటే చట్టప్రకారం చర్యలు తప్పవని సిపి సజ్జన్నార్ హెచ్చరిక

**హైదరాబాద్,అక్టోబర్16(జై భీమ్ న్యూస్):**

వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ యూ ట్యూబర్లను ప్రశ్నించారు. వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లతో కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో సజ్జనార్ పోస్ట్ పెట్టారు. చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని నిలదీశారు. చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదం చేయండి. అంతేకానీ.. ఇలాంటి వీడియోలు వారితో చేసి పిల్లలను పెడదోవ పట్టించవద్దు. గుర్తు పెట్టుకోండి.. ఇది బాలల హక్కుల ఉల్లంఘనే కాదు.. చట్టరీత్యా నేరం. ఇటువంటి చర్యలు పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని హెచ్చరించారు. పిల్లలను ఇలాంటి కంటెంట్‌లో భాగం చేయడం వారిని వేధించడం కిందికే వస్తుంది. మైనర్లతో ఈ తరహా కంటెంట్ చేసే వారిపట్ల పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది. తక్షణమే వీటిని తొలగించకున్నా.. భవిష్యత్తులో ఇలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేసినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం అని కూడా హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోలు మీ దృష్టికి వస్తే వెంటనే రిపోర్టు చేయండి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ.. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండని సూచించారు. తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం మాత్రమే కాదు.. వారి బాల్యం, మానసిక ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడటం కూడా మీ బాధ్యతే అనే విషయం మరిచిపోవద్దని సజ్జనార్ పేర్కొన్నారు.

# అమీర్‌పేట ముంపునకు "హైడ్రా" పరిష్కారం

**నగర వ్యాప్తంగా ఇదే విధానం అనుసరించాలన్న హైడ్రా కమిషనర్**
**నాలాల డీసిల్టింగ్ పనులు పరిశీలించిన హైడ్రా కమిషనర్**



**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

వర్షం వస్తే ఆందోళన. 10 సెంటీమీటర్ల వర్షం పడితే రహదారులన్నీ జలమయం. ఇక అమీర్‌పేట గురించి ప్రత్యేకంగా చెప్పాలా.. జూబ్లీహిల్స్, గాయత్రీ హిల్స్, యూసుఫ్‌గూడ, కృష్ణానగర్, మదురానగర్, శ్రీనివాస నగర్ ప్రాంతాల నుంచి వచ్చే వరద ముందుకు సాగక అమీర్‌పేటలో నడుం లోతు నీళ్లు ప్రధాన రహదారిపై నిలిచిపోవడం.. వాహన రాకపోకలకు ఇబ్బంది కలగడం.. ఇవన్నీ నగరవాసులకు ప్రతి ఏటా అనుభవంలోకి వచ్చిన వరద కష్టాలే. ఈ ఏడాది ఆ సమస్యకు హైడ్రా పరిష్కారం చూపింది. వరద కష్టాలకు తెర దించింది. ఇప్పుడు 10 సెంటీమీటర్ల వర్షం పడితే నీరు నిలవకుండా ముందుకు సాగేలా హైడ్రా చర్యలు తీసుకుంది. ఈ పనులను హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ నిరంతరం పర్యవేక్షించారు. హైడ్రా, జీ.హెచ్. ఎం.సీ, జలమండలి, ఇరిగేషన్ అధికారులతో పలుమార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కార మార్గం చూపారు. ఈ క్రమంలోనే గురువారం కూడా అమీర్‌పేటలో పర్యటించి పూడుకుపోయిన నాలాలనుంచి మట్టిని, చెత్తను తొలగించే పనులను పర్యవేక్షించారు.

**అమీర్‌పేట ఓ నమూనా..**

అమీర్‌పేటలో వరద ముప్పు తప్పించేందుకు అనుసరించిన విధానం నగరంలోని అనేక ముంపు ప్రాంతాలకు పరిష్కార మార్గమని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ తెలిపారు. పూడుకుపోయిన నాలాలను ఇదే మాదిరి తెరిస్తే చాలావరకు వరద సమస్యకు పరిష్కారం చూపగలమని చెప్పారు. హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ అమీర్‌పేట్‌లోని మైత్రివనం జంక్షన్, గాయత్రీ నగర్ ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మొత్తం 6 పైపులైన్లుండగా.. 3 లైన్లను పూర్తి స్థాయిలో పునరుద్ధణ పనులు పూర్తి చేసినట్టు అధికారులు కమిషనర్‌కు తెలిపారు. మరో 3 లైన్లలో పూడిక తీయడంతో పాటు.. ఈ వరదంతా గాయత్రీనగర్‌పై పడకుండా అక్కడ కూడా పైపులైన్లలో మట్టిని తొలగించే పనిని పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. వచ్చే వర్షాకాలానికి నీరు నిలవకుండా గాయత్రీ నగర్ కు ముంపు సమస్య లేకుండా చూడాలన్నారు.

**45 ట్రక్కుల మట్టి తరలింపు..**

అమీర్‌పేట జంక్షన్‌లో సారథీ స్టూడియోస్, మధురానగర్ వైపు నుంచి వచ్చే పైపులైన్లు కలుస్తాయి. ఎగువ నుంచి వరదతో పాటు భారీ మొత్తంలో చెత్త కూడా ఇక్కడకు చేరుతోంది. అలా దశాబ్దాలుగా చేరిన చెత్తతో అమీర్‌పేట జంక్షన్‌లో 6 పైపులైన్లు పూడుకుపోయి.. కొంతమొత్తంలోనే వరద నీరు ముందుకు సాగేది. ఏమాత్రం వర్షం పడినా వరద ముంచెత్తేది. శ్రీనివాస్‌నగర్ వెస్ట్ సైడ్ వరద కాలువ పైన కాంక్రీట్‌తో వేసిన పైకప్పు తెరచి పూడిక తీత పనులను హైడ్రా చేపట్టింది. పరుపులు, దిండులు ఇలా చెత్తతో మూసుకుపోయిన పైపులైన్లను తెరచింది. ఇప్పటి వరకూ ఇలా 45 ట్రక్కుల మట్టిని తొలగించింది. దీంతో ఈ ఏడాది 10 సెంటీమీటర్ల వర్షం పడినా ఇబ్బంది కలగలేదు. మరో 3 పైపు లైన్లలో కూడా పూడికను తొలగిస్తే 15 సెంటీమీటర్ల వర్షం పడినా అమీర్‌పేటలో వరద ముంచెత్తదని హైడ్రా, జీ.హెచ్.ఎం.సీ, జలమండలి, ఇరిగేషన్ అధికారులు కమిషనర్‌కు తెలిపారు. ఇదే మాదిరి నగరంలోని ముంపు సమస్యను ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో కల్వర్టులు, అండర్‌గ్రౌండ్ పైపు లైన్లలో పూడికను తొలగించి ముంపు సమస్యకు పరిష్కారం చూపాలని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ సూచించారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు హైడ్రా బృందం చేపట్టిన పనుల పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ

**శ్రీశైలం,అక్టోబర్16(జై భీమ్ న్యూస్):**

కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు వేదోక్తంగా స్వాగతం పలికారు. భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారికి మోదీ పూజలు చేశారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలలో రుద్రాభిషేకం, భ్రమరాంబదేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. పూజల అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడి శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను తిలకించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైలం చేరుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం ప్రత్యేక విమానంలో కర్నూలు చేరుకున్న ప్రధాని.. అక్కడి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి హెలికాప్టర్‌లో సున్నిపెంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం వెళ్లారు. ఆలయానికి చేరుకున్న ప్రధానికి అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రధాని మోదీ శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ప్రధానికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. రాజ దర్బార్ గోడలపై ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా పరిశీలించారు. అక్కడి శివాజీ విగ్రహం వద్ద నమస్కరించారు. శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను పరిశీలించారు. ధ్యానముద్రలో ఉన్న శివాజీ, అమ్మవారి విగ్రహాలను దర్శించు కున్నారు. అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పుష్పాలను సమర్పించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లారు. ఈ కేంద్రం నిర్వహణ బాగుందని ట్రస్టు నిర్వాహకులను ప్రధాని మోదీ అభినందించారు. అక్కడి నుంచి భ్రమరాంబ గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సున్నిపెంట వద్ద సుమారు 1500 మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# ఒలింపిక్స్‌లో పతకాలు సాధించే స్థాయికి క్రీడాకారులు ఎదగాలిలివరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో 5వ ఇండియన్ ఓపెన్ అండర్- 23 అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించిన ఎంపీ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

**మూడు రోజుల పాటు వివిధ క్రీడాంశాలలో జాతీయస్థాయి పోటీలు..**

జాతీయస్థాయి క్రీడల్లో తమ ప్రతిభను చాటి ఒలింపిక్స్ లోనూ పతకాలు సాధించే స్థాయికి క్రీడాకారులు ఎదగాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో 5వ ఇండియన్ ఓపెన్ అండర్ 23 అథ్లెటిక్స్ జాతీయస్థాయి పోటీలను ఎంపీ కడియం.కావ్య, వరంగల్ నగర మేయర్ గుండు. సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈనెల 16,17,18 తేదీల పాటు నిర్వహించే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్.కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడల పట్ల ఒక విజన్ ను కలిగి ఉన్నారని అన్నారు. రానున్న మూడు నాలుగేళ్లలో ఒలింపిక్స్ కూడా హైదరాబాద్ నగరంలో నిర్వహించేందుకు ప్రణాళికతో ఉన్నారని, ఇందులో భాగంగా తెలంగాణ ఎంపీలు అంతా కలిసి పి.టి.ఉష ను కలిసినట్లు పేర్కొన్నారు. క్రీడల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపుతో వెళ్తున్నారని తెలిపారు. క్రీడాకారులు ఒలింపిక్స్ లో పతకాలు సాధించే విధంగా హైదరాబాద్ లో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ తర్వాత అన్ని అవకాశాలు ఉన్న జిల్లా వరంగల్ ఉందని, ఇందులో భాగంగానే జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయడంతో పాటు స్పోర్ట్స్ కు పెద్ద గ్రౌండ్ ఇవ్వాలనే ఉద్దేశంతో ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఉందని తెలిపారు. జేఎన్ఎస్ లో క్రీడాకారుల కోసం మంచి భవనాన్ని నిర్మించారని పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జేఎన్ఎస్ లో పలు అభివృద్ధి పనులను చేయించారని అన్నారు. ఇంకా స్టేడియంలో ఏవైనా మౌలిక వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. క్రీడాకారులు ఈ జాతీయ స్థాయి పోటీలలో తమ క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో గెలిచినా ఓటమి చెందిన ఒకేలా ఉండే విధంగా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. వరంగల్ లో జాతీయస్థాయిలో స్పోర్ట్స్ ఈవెంట్ జరగడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ పోటీలలో 940 మంది పాల్గొనడం.. ఇందులో 300 వరకు బాలికలు పాల్గొంటుండగా, 20 మంది క్రీడాకారులు తెలంగాణ నుంచి పాల్గొంటున్నారని రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మట్టిలో మాణిక్యాలుగా తమలోని క్రీడా ప్రతిభను చాటాలని సూచించారు. స్పోర్ట్స్ మీట్ లో 21 ఈవెంట్లలో పాల్గొని ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలు విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో వరంగల్ లో నిర్వహిస్తున్న ఈ జాతీయ స్థాయి పోటీలు స్ఫూర్తిగా నిలవాలన్నారు . క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడల్లో పాల్గొనడమే విజయమని పేర్కొన్నారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చారన్నారు. స్టేడియంల అభివృద్ధి, క్రీడాకారులకు కోచింగ్, స్కాలర్షిప్ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. హనుమకొండ జిల్లాలో ఉన్న జెఎన్ఎస్ అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ స్టేడియంలో గతంలో పెద్ద ఎత్తున జాతీయస్థాయి క్రీడా పోటీలను నిర్వహించారని, ఈసారి కూడా జాతీయ స్థాయి పోటీలు ఇదే స్టేడియంలో నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రెండు కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. కోటిన్నర వ్యయంతో ఇండోర్ స్టేడియంలో అభివృద్ధి పనులు చేసినట్లు పేర్కొన్నారు. స్టేడియంలో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక దృష్టిని కేటాయించి వాటిని పూర్తి చేసినట్లు చెప్పారు. స్టేడియం ను మరింత అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఎమ్మెల్యే ముందుకు వెళుతున్నారని అన్నారు. స్టేడియంలో విద్యుత్ లైట్ల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు జాతీయ తత్వాన్ని పెంపొందించుకునే విధంగా ఈ క్రీడలు దోహదపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వివిధ క్రీడా సౌకర్యాలను అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసి జాతీయస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను అభివృద్ధి చేసే విధంగా స్పోర్ట్స్ పాలసీని తీసుకురాగా, కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నాయని అన్నారు. క్రీడల నిర్వహణకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా యువజన సంక్షేమ అధికారి గుగులోత్ అశోక్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి అజీజ్ ఖాన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి వరద రాజేశ్వరరావు, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, పోలీస్ ఇన్స్పెక్టర్, సీనియర్ అథ్లెట్ పుల్యాల కిషన్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, తదితరులతోపాటు కోచ్ లు, స్పోర్ట్స్ అధికారులు, వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

# బీసిల ద్రోహి కాంగ్రెస్ పార్టీ

**బీసీ బంద్ కు ఏబీఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతూ**
**ప్రజాపాలన చేతకాకే రాజకీయలాడుతున్నారు**
**ఉద్యమాల గడ్డలో బీసీ బిడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోం**
**నాయకులారా తస్మాత్ జాగ్రత్త ప్రజాసేవకు కట్టుబడి ఉండండి**
**ప్రజా సంక్షేమాన్ని అమలుపరిచింది లేదు గాని రాజకీయలాడుతున్నారు**
**ప్రజా సమక్షంలో కాంగ్రెస్ పార్టీ పలుచనవుతుంది**
**ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**



**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

బీసీ జేఏసీ ప్రకటించిన తెలంగాణ బంద్ ఫర్ జస్టిస్ కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ ప్రకటించారు ఈ సందర్భంగా ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రకటించిన తెలంగాణ బంద్ కి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్ వచ్చేంతవరకు కూడా బీసీలకు అండగా నిలిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని మంద నరేష్ అన్నారు బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగంలో వారి వాటా ప్రకారం రిజర్వేషన్ అందే అంతవరకు కూడా బీసీలకు వెన్నంటుగా ఉండి వారు చేసేటటువంటి పోరాటాలలో భాగస్వాములు అవుతామని నరేశ్ తెలిపారు అక్టోబర్ 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే బందులో ప్రముఖ పాత్ర పోషించి బీసీ నాయకులతో మమేకమై కాకతీయ యూనివర్సిటీలో ఉన్నటువంటి అన్ని విభాగాలను స్వచ్ఛందంగా బంద్ చేయించి అనుమకొండ వరంగల్ జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలను పాఠశాలలను మూసివేసి బందును జయప్రదం చేయడానికి ఏబిఎస్ఎఫ్ ముందంజలో ఉంటుందని మంద నరేష్ అన్నారు.బీసీలకు రావలసిన రిజర్వేషన్ హక్కులతో పాటు న్యాయస్థానాలలో వేయబడుతున్న కేసులకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని క్యాబినెట్ ఆమోదం తెలిపిన బీసీ హక్కుల రిజర్వేషన్లు 42 శాతం తగ్గకుండా కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పునివ్వడం బీసీల హక్కులకు రక్షణ కల్పించినట్లుగా ఉందన్నారు.సాధారణ కుటుంబాలు జీవిస్తున్న పద్ధతిలో సంపన్న వర్గాలు ఈడబ్ల్యూఎస్ కోటాను కొనసాగిస్తూ పేదవాళ్ల జీవనం మునగడపై పెద్ద ఎత్తున దెబ్బతీస్తున్నారని దానిని పూర్తిగా రద్దు పరచే వరకు బిసి ఉద్యమం తో పాటు మరొక క్షేత్రస్థాయి సామాజిక హక్కుల రక్షణ ఉద్యమం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడాలన్నారు.కాయకష్టం చేసుకునే పేదవాళ్ల రిజర్వేషన్లను లాక్కోవడం ఎంతటి మూర?త్వమో ప్రభుత్వం ఇకనైనా గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ కేయూ నాయకులు అర్షము శరణ్ రాజేష్ ఉదయ్ రందీర్ నందు మహేష్ కిరణ్ సాయి వెంకట్ రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు సభకు భారీగా జనం రాక

### జనం కోసం ప్రత్యేకంగా ఆహారపు పొట్లాల పంపిణీ

**కర్నూలు,అక్టోబర్16(జై భీమ్ న్యూస్):**

ప్రధాని మోదీ సభ సందర్భంగా కర్నూలుకు భారీగా ప్రజలు తరలివచ్చారు. కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు ఇప్పటికే ఆయా ప్రాంతాల నుంచి బయల్దేరారు. సభకు వచ్చే ప్రజల కోసం ఆహార ఏర్పాట్లు చేశారు. కర్నూలులోని పలు ప్రాంతాల్లో ఆహార పొట్లాలను సిద్ధం చేసారు. నంద్యాల-కర్నూలు రోడ్డులో ఆహార ఏర్పాట్లను మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. ఫుడ్‌స్టాల్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల వంటకాలు, ఆహార పదార్థాల నాణ్యతను ఆయన పరిశీలించారు. సభకు వచ్చే సామాన్య ప్రజలు, కూటమి నేతలు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులకు మంత్రి సూచించారు.




# పెద్ది నుంచి త్వరలో లవ్ సాంగ్

**దర్శకుడు బుచ్చిబాబు సానా**

రామ్‌చరణ్ హీరోగా జాన్వీ కపూర్ కథానాయికగా 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబోలో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది' . ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సిక్సర్ కొట్టి అభిమానుల్లో విపరీతమైన క్రేజ్ పెంచేసింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఆ క్రేజ్ మరింత రెట్టింపు అయింది. దసరాకు వస్తుందనుకున్న ఫస్ట్ సింగిల్ రాకపోవడంతో ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారు. అయితే దర్శకుడు బుచ్చిబాబు దీపావళికి దద్దరిలే అప్‌డేట్ ఇచ్చారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో తాజా అప్‌డేట్ ఇచ్చారు దర్శకుడు సానా బుచ్చిబాబు. ఆ కార్యక్రమంలో 'పెద్ది' విశేషాలేంటని యాంకర్ ప్రశ్నించగా త్వరలో మంచి లవ్ సాంగ్ ప్రేక్షకుల ముందుకురాబోతుందని. ఆ పాటకు సంగీత దర్శకుడు ఏ.ఆర్ రెహమాన్ అదిరిపోయేలా మ్యూజిక్ ఇచ్చారని ఆయన చెప్పారు. ఆ అప్‌డేట్ ఫ్యాన్స్‌లో ఉత్సాహం నింపింది. అయితే ఈ పాట దీపావళికే వస్తుందని ఆడియన్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. దర్శకుడు దానిపై క్లారిటీ ఇవ్వలేదు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. 'ఉప్పెన' బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి.

# వెట్రిమారన్ తెలుగు సామ్రాజ్యం

**ఎన్టీఆర్ వాయిస్‌తో ప్రోమో విడుదల**



తమిళ దర్శకులలో వెట్రిమారన్ ది ఓ ప్రత్యేక శైలి. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచి, వారి సమస్యలను తెరకెక్కించడంలో వెట్రిమారన్ దిట్ట. అంతేకాదు... వేరే దర్శకులతోనూ ఇలాంటి కథలనే సినిమాలుగా నిర్మించిన వ్యక్తి వెట్రిమారన్. తెలుగులోని స్టార్ దర్శకులతో సినిమాలు చేయాలని ఆయన కొంతకాలంగా అనుకుంటున్నారు. కానీ ఏ ప్రాజెక్ట్ కూడా సెట్ కావడం లేదు. ఎన్టీఆర్ తోనూ వెట్రిమారన్ సినిమా చేస్తే బాగుంటుందని భావిస్తున్న అభిమానులు చాలా మందే ఉన్నారు. ఆ మధ్య సూర్య హీరోగా వెట్రిమారన్ ఓ సినిమా చేస్తాడని వార్తలు వచ్చాయి. కానీ ఆ మూవీ అనివార్య కారణాలతో ఆగిపోవడంతో ఇప్పుడు శింబుతో 'అరసన్' మూవీని చేస్తున్నాడు వెట్రిమారన్. ఈ సినిమా తెలుగు వర్షన్ కు ఎన్టీఆర్ సైతం తన గొంతుతో చేయూతనివ్వబోతున్నాడు. శిలంబరసన్, వెట్రిమారన్ కాంబోలో తెరకెక్కుతున్న 'అరసన్'ను తెలుగులో 'సామ్రాజ్యం' పేరుతో డబ్ చేస్తున్నారు. దీని ప్రోమో శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో రాబోతోంది. ఈ మధ్య ఎన్టీఆర్ 'కింగ్ డమ్' మూవీకి వాయిస్ ఓవర్ అందించాడు. ఆ సినిమాను హిందీలో 'సామ్రాజ్య' పేరుతో డబ్ చేశారు. ఇప్పుడు 'అరసన్' మూవీని తెలుగులో 'సామ్రాజ్యం'గా డబ్ చేయడం, దాని ప్రోమోకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషం. మొత్తానికి 'సామ్రాజ్యం' అనే టైటిల్ కు ఎన్టీఆర్ కు ఏదో అవినాభావ సంబంధం ఉన్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాను సీనియర్ నిర్మాత థాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ కు, హీరో శింబుకు మధ్య కూడా మంచి అనుబంధం ఉంది. బేసికల్ గా మంచి సింగర్ అయిన శింబు తెలుగు సినిమాల్లో కొన్ని పాటలు పాడాడు. అందులో ఎన్టీఆర్ 'బాద్ షా' మూవీ కూడా ఒకటి. ఇటు దర్శకుడు, అటు కథానాయకుడు ఇద్దరితో ఉన్న అనుబంధం కారణంగా 'సామ్రాజ్యం' ప్రోమోకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇచ్చాడని అంటున్నారు.

# సక్సెస్‌కు రవితేజ ఎదురుచూపు

**31న వస్తున్న మాస్ జాతర**



మాస్ మహరాజా రవితేజ కు సాలీడ్ హిట్ పడి చాలా కాలమే అయ్యింది. చిరంజీవితో కలిసి రవితేజ నటించిన 'వాల్తేరు వీరయ్య' తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ ను రవితేజ చూడలేదు. అయితే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు మాత్రం రవితేజ చేసేస్తున్నాడు. అక్టోబర్ 31న రవితేజ 75వ చిత్రం 'మాస్ జాతర' జనం ముందుకు రాబోతోంది. 'ధమాకా'తర్వాత శ్రీలీల మరోసారి ఈ సినిమాలో రవితేజతో జోడీ కట్టింది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా పాటలు బాగానే అలరిస్తున్నాయి. నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాతో రచయిత భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇది యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్ కు చెందిన సినిమా. ప్రస్తుతం రవితేజ నటిస్తున్న 76వ చిత్రానికి కూడా ఒకప్పటి రచయిత కిశోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్నాడు. 'నేను శైలగ, ఉన్నది ఒకటే జిందగీ, రెడ్' వంటి రొమాంటిక్, యాక్షన్ మూవీస్ ను తీసిన అనుభవం కిశోర్ తిరుమలకు ఉంది. పైగా అతనిది మంచి పెన్. రవితేజ సరసన ఈ సినిమా ఆషికా రంగనాథ్, కేతిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ స్పెయిన్ లో జరుగుతోంది. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమాకు మొదట్లో 'అనార్కలి' అనే టైటిల్ అనుకున్నారు. కానీ ఇప్పుడీ సినిమాకు 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే పేరు పెట్టబోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. రాబోయే సంక్రాంతి బరిలో ఈ సినిమా కూడా నిలుస్తుందని అంటున్నారు. ఇది ఫ్యామిలీ డ్రామా. ఇక రవితేజ చేయబోతున్న 77వ చిత్రాన్ని శివ నిర్వాణ డైరెక్ట్ చేయబోతున్నాడని తెలుస్తోంది. 'నిన్ను కోరి, మజిలి, టక్ జగదీశ్, ఖుషీ' సినిమాలను తెరకెక్కించిన శివ నిర్వాణ ఈసారి థ్రిల్లర్ డ్రామాను తీయబోతున్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ దీనిని ప్రొడ్యూస్ చేస్తుందని తెలుస్తోంది. ఇందులో రవితేజ తన వయసుకు తగ్గ పాత్ర చేస్తాడని అంటున్నారు. ఇక రవితేజ చేయబోతున్న 78వ సినిమాను కళ్యాణ్ శంకర్ డైరెక్ట్ చేస్తాడని సమాచారం. 'మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్' చిత్రాలను డైరెక్ట్ చేసిన కళ్యాణ్ శంకర్ నిజానికి 'టిల్లూ క్యూబ్' కు డైరెక్ట్ చేయాల్సి ఉంది. సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తానని చెప్పారు. అయితే ఇప్పుడు కళ్యాణ్ శంకర్... ఆ సినిమాను పక్కన పెట్టి రవితేజతో ఓ సూపర్ హీరో మూవీ చేస్తాడని సమాచారం. సో... 'మాస్ జాతర' తర్వాత నాగవంశీ... రవితేజతో తీయబోయే సినిమా ఇది. ఇలా... వరుసగా నాలుగు డిఫరెంట్ జానర్స్ తో రవితేజ సినిమాలు చేస్తున్నాడు. మరి ఈ చిత్రాలలో ఏవేవి రవితేజను తిరిగి సక్సెస్ ట్రాక్ లోకి తీసుకొస్తాయో చూడాలి.



# రశ్మిక మైసా సంగీత దర్శకుడుగా జేక్స్ బిజోయ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన నటిస్తున్న పవర్ ఫుల్, ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ మూవీ 'మైసా' ఈ సినిమాతో రవీంద్ర పుల్లె డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ భారీ బ్జడెట్‌తో పాన్-ఇండియా స్థాయిలో 'మైసా' సినిమాను నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ ఒక ఇంట్రస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. నాని నటించిన 'సరిపోదా శనివారం' చిత్రానికి సంగీతం అందించిన ప్రముఖ సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ ను 'మైసా' చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జేక్స్ బిజోయ్ ట్రైబల్ వాయిద్యాలతో రీరికార్డింగ్ చేస్తున్న వీడియోను రిలీజ్ చేశారు. ఈ సౌండింగ్ అదిరిపోయింది. 'మైసా' మ్యూజికల్ గా గ్రాండ్ స్కేల్ లో వుండబోతుందని ఈ వీడియో చూస్తే అర్థమౌతోంది. 'మైసా' గోండు తెగల బ్యాక్ డ్రాప్ లో హై-ఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా ఉండబోతోంది. రశ్మిక మందణ్ణ ఇంతకుముందు ఎప్పుడూ చూడని ఇంటెన్స్ అవతార్ లో కనిపించనుంది. ఈ సినిమాకు సూర్య 'రెట్రో' సినిమాకి పని చేసిన శ్రేయాస్ పి కృష్ణ డీవోపీగా పని చేస్తున్నారు. యాక్షన్ ని 'కల్కి 2898 ఏ డీ' ఫేమ్ ఆండి లాంగ్ డిజైన్ చేస్తున్నారు.

# కాంతారా చాప్టర్1 కు దీపావళి వెలుగులు

హిట్ మూవీ 'కాంతార'కు ప్రీక్వెల్‌గా తెరకెక్కి ఆ చిత్రానికి మించిన విజయం అందుకుంది 'కాంతార చాప్టర్ అక్టోబరు 2న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా 12 రోజుల్లో రూ.675 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టింది. దీపావళిని పురస్కరించుకుని కొత్త ట్రైలర్ను చిత్ర బృందం గురువారం విడుదల చేసింది. సినిమాలోని పలు కీలక సన్నివేశాలతో రూపొందించిన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. స్వీయ దర్శకత్వంలో రిషబ్‌శెట్టి హీరోగా నటించిన సంగతి తెలిసిందే.

